
-కోగంటి వెంకటేశ్వరరావు



# తొలగిన మబ్బులు

మాలతికి మొదటిసారిగా మనసులో చిన్నగా ఆందోళన మొదలయింది. ఇలా ఎప్పుడూ జరగలేదు. అలాగని తన భర్త మీద అనుమానం లేదు. రాకేష్ వర్మ మంచివాడు. వర్మకి మాలతి అంటే ప్రేమ. వర్మ వ్యక్తిత్వం మీద మాలతికి ఎనలేని నమ్మకం. రాకేష్ వర్మ లాంటి పరిపూర్ణ వ్యక్తిత్వం గల వ్యక్తి తనకు భర్తగా లభించడం తన అదృష్టం అని మాలతి ఎప్పుడూ మనసులో అనుకుంటూ ఉంటుంది. కానీ ఈసారి మాలతి మనసులో ఏదో చిన్న గుబులు మొదలయింది. ప్రశాంతి వర్మకి రోజూ ఫోన్ చేస్తోంది. ప్రశాంతి ఫోన్ చేసినప్పుడల్లా, వర్మ ఇష్టంగా, చాలాసేపు మాట్లాడుతున్నాడు. ఇలా ఎప్పుడూ జరగలేదు.

* * *

రాకేష్ వర్మ సిద్దార్థ కాలేజీలో ఇంగ్లీష్ లెక్చరర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. అందగాడు. ఈ వయసులో కూడా మంచి ఫిజిక్ మెయిన్‌టెయిన్ చేస్తున్నాడు. అతని ఇంగ్లీష్ ఉచ్చారణ బావుంటుంది. అందరితో సరదాగా ఉంటాడు. సెన్స్ ఆఫ్ హ్యూమర్ ఎక్కువ. అందరూ అతనితో మాట్లాడాలి అనుకుంటూ ఉంటారు. అతను ఇంగ్లీష్ చెప్తుంటే అందరూ శ్రద్ధతో వింటారు. ఇంగ్లీష్ ఇంత బావుంటుందా అనిపిస్తుంది అతని పాఠం వింటే ఎవరికైనా.

భార్య మాలతి, కొడుకు విశాల్ అంటే రాకేష్ వర్మకి పంచ ప్రాణాలు. కాలేజీ టైమింగ్స్ అయిపోగానే ఇంటికి వెళ్ళి భార్యతో కబుర్లు చెప్తాడు. సాయంత్రం బాబు దగ్గర కూర్చుని వాడికి కథలు చెప్తాడు. భార్యతోటి, బాబుతోటి గడపడంలో చాలా ఆనందాన్ని అనుభవిస్తాడు రాకేష్ వర్మ.

* * *

యాక్సిడెంట్ ఎప్పుడూ ముందుగా చెప్పి జరగదుగా! అలా జరిగితే దానిని యాక్సిడెంట్ అని ఎందుకంటాం?

రాకేష్ వర్మని చూడగానే ప్రశాంతి ముఖం వెలుగుతో నిండిపోతుంది. ఏదో వంకతో రాకేష్ వర్మతో మాట్లాడాలని ప్రయత్నిస్తూంటుంది. మొదట ఇదంతా కేవలం అభిమానమే అనుకున్నాడు వర్మ. కానీ జరగరానిది జరిగిపోయింది.

స్టాఫ్ రూంలో పేపర్ చదువుకుంటున్న రాకేష్ వర్మ 'ఎక్స్‌క్యూజ్‌మీ' అని వినిపించటంతో పక్కకి తిరిగి చూశాడు. ప్రశాంతి నవ్వుతూ నిలబడి ఉంది.

'చెప్పమ్మా?' మృదువుగా అడిగాడు రాకేష్ వర్మ.

'మీతో కొంచెం పర్సనల్‌గా మాట్లాడాలి సార్' కొంచెం టెన్షన్ పడుతూ చెప్పింది ప్రశాంతి.

స్టాఫ్ రూం బయటికి నడిచాడు రాకేష్ వర్మ.

'చెప్పమ్మా ప్రశాంతి! అంత సీక్రెట్ ఏమిటి?' నవ్వుతూ అడిగాడు రాకేష్ వర్మ.

'ఇక్కడ కాదు సార్! సాయంత్రం ఎక్కడైనా కలుద్దాం' ధైర్యంగా చెప్పింది ప్రశాంతి.

'ఎక్కడ కలుద్దాము?'

'టాంక్‌బండ్‌కు రాగలుగుతారా? ప్లీజ్ సార్. నా కోసం. ఒక్కసారి రండి. బుద్ధుడి విగ్రహం ఎదురుగా ఉన్న బెంచీపై కూర్చుని ఉంటాను. ప్లీజ్ సార్' రిక్వెస్ట్‌గా అడిగింది ప్రశాంతి.

'సరేనమ్మా వస్తాను' చెప్పి మళ్ళీ స్టాఫ్ రూంలోకి వెళ్ళాడు రాకేష్ వర్మ.

* * *

'ఏంటండీ! ఈ సమయంలో బయటకు వెళ్తున్నారు?' రాకేష్ వర్మను అడిగింది మాలతి.

'ప్రశాంతి అని నా స్టూడెంట్ ఉంది కదా! ఏదో మాట్లాడాలి. టాంక్ బండ్ దగ్గరికి రమ్మని రిక్వెస్ట్ చేసింది. అక్కడికే వెళ్తున్నాను' చెప్పి బయటకు వచ్చి కారు స్టార్ట్ చేశాడు.

రాకేష్ వర్మ వెళ్లేటప్పటికే ప్రశాంతి అక్కడ కూర్చుని ఉంది. ప్రక్కనే కూర్చుంటూ 'చెప్పమ్మా? ఏమిటి ప్రాబ్లం. క్లాసులో చెప్పింది అర్థం కావటంలేదా?' అడిగాడు రాకేష్ వర్మ.

ప్రశాంతి మౌనంగా కూర్చుంది. ముఖం కొంచెం టెన్షన్‌గా ఉంది.

'ఫర్వాలేదమ్మా చెప్పు' మళ్ళీ అడిగాడు వర్మ.

'సార్! నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను' వర్మ కళ్లల్లోకి సూటిగా చూస్తూ ప్రేమతో చెప్పింది ప్రశాంతి.

ఇటువంటి పరిస్థితి రావచ్చునని కొంచెం ఊహించిన రాకేష్ వర్మ ఏమీ మాట్లాడకుండా నిశ్శబ్దంగా ఉండిపోయాడు.

'ఏమిటి సార్! మాట్లాడటంలేదు. కోపం వచ్చిందా? అయినా ఫర్వాలేదు. మీకు పెళ్ళయిందని తెలుసు. కానీ ఏం చెయ్యమంటారు చెప్పండి. ఇంటికి వెళ్ళినా మీ ఆలోచనలు వదలడం లేదు. మీరు లేకుండా నేను బతకలేనని అనిపిస్తోంది. నన్ను పెళ్ళి చేసుకోమని నేను అడగను. మీ కుటుంబ విషయాలలో జోక్యం చేసుకోను. నా ప్రేమను మీరు అంగీకరిస్తే చాలు' ఇక మాట్లాడలేక రాకేష్ వర్మ భుజాలపై తలవాల్చి కళ్లు మూసుకుంది. ఆమె కళ్ల నుండి నీళ్లు కారుతున్నాయి.

'ఛ! ఏమిటమ్మా ఇది చిన్నపిల్లలా? ఊరుకో! నువ్వు నవ్వితే చాలా బావుంటావ్. ఎప్పుడూ నవ్వుతూనే ఉండాలి. ఈ విషయాలు తర్వాత మాట్లాడుకుందాం. నాకు - కొంచెం సమయం

'ఏమిటి సార్! మాట్లాడటంలేదు. కోపం వచ్చిందా? అయినా ఫర్వాలేదు. మీకు పెళ్ళయిందని తెలుసు. కానీ ఏం చెయ్యమంటారు చెప్పండి. ఇంటికి వెళ్ళినా మీ ఆలోచనలు వదలడం లేదు. మీరు లేకుండా నేను బతకలేనని అనిపిస్తోంది.

ఇవ్వు ప్లీజ్! అప్పటివరకూ నువ్వు చదువు మీద కాన్సన్‌ట్రేట్ చెయ్యి. చాలా టైమైంది. ఇంటికి వెళ్దాం పద' అంటూ ప్రశాంతిని సముదాయించి ఇంటి వద్ద డ్రాప్ చేసి తన ఇంటికి బయల్దేరాడు రాకేష్ వర్మ.

★ ★ ★

ఒక సెలవు రోజున ప్రశాంతిని ఇంటికి రమ్మని ఫోన్ చేశాడు రాకేష్. వెంటనే వచ్చేసింది ప్రశాంతి. దగ్గరలోనే ఉన్న సాయిబాబా గుడికి వెళ్దామని బయలుదేరారు వర్మ దంపతులు. ప్రశాంతిని మాలతికి పరిచయం చేశాడు. చక్కగా రిసీవ్ చేసుకుంది మాలతి. ప్రశాంతిని కూడా గుడి రమ్మని పిలిచింది. సరేనంది ప్రశాంతి. అందరూ కలిసి కారులో బయలుదేరి వెళ్ళారు. గుడిలో మాలతి దంపతులు శ్రద్ధతో పూజ చేయడం గమనించింది ప్రశాంతి. బాబు విశాల్ కూడా అంత చిన్న వయసులో అమ్మ ఎలా చేస్తే అలా చేస్తున్నాడు. చూడడానికి ఎంతో ముద్దొస్తున్నాడు. వాడిని ఎత్తుకోడానికి రమ్మంది మాలతి. మొహమాటం లేకుండా వచ్చేశాడు. ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత బాబుతో కొద్దిసేపు ఆడుకుంది ప్రశాంతి. వాడిని వదిలి వెళ్ళాలంటే బాధగా ఉంది. వాడి ముద్దుముద్దు మాటలు వింటూంటే ఇంకా వినాలని అనిపిస్తోంది. వర్మ ఇంట్లోని భోజనం చేసి ఇంటికి తిరిగి వచ్చింది ప్రశాంతి.

ఆ రోజు అనుకోకుండా ప్రశాంతి వాళ్ళ అమ్మానాన్న మద్రాస్‌కు వెళ్ళాల్సి వచ్చింది. ఇంట్లో ప్రశాంతి ఒక్కతే ఉంది. విషయం తెలుసుకున్న రాకేష్ వర్మ ప్రశాంతిని ఇంటికి రమ్మని ఫోన్ చేశాడు. రాత్రి భోజనాలయింత్తర్వాత ప్రశాంతిని అక్కడే ఉండిపొమ్మని అడిగారు వర్మ, మాలతి. కాదనలేక పోయింది.

'చూడమ్మా ప్రశాంతి... నువ్వు చదువుకున్నంతసేపు చదువుకుని పడుకో. టీవీ చూడాలనుకుంటే చూడు. మొహమాటం వద్దు. నీ ఇల్లే అనుకో' అని చెప్పి బెడ్‌రూంలోకి వెళ్ళాడు రాకేష్ వర్మ. మాలతి కొంచెం సేపు కబుర్లు చెప్పి 'చదువుకోమ్మా ప్రశాంతి' అని చెప్పి తాను కూడా నిద్ర కుపక్రమించింది.

రాత్రి మెలకువ వచ్చిన రాకేష్ వర్మ భార్య వంక చూశాడు. మాలతి నిద్రపట్టక అటూ ఇటూ కదులుతూ ఉంది. విషయం అర్థం చేసుకున్న రాకేష్ వర్మ 'బంగారం, నిద్ర రావటంలేదా? కొంచెంసేపు డాబాపైన కూర్చుని కబుర్లు చెప్పుకుందాం పద' అని డాబా పైకి వెళ్ళాడు. మాలతి కూడా లేచింది. పైకి వెళ్ళేటప్పుడు ప్రశాంతి పడుకున్న రూం వైపు చూసింది. లైటు వేసే ఉంది. 'పరీక్షలు ఉన్నాయి కదా! చదువుకుంటున్నట్లు ఉంది' అనుకుంటూ డాబా పైకి వెళ్ళింది.

రాకేష్ వర్మ మాలతి పక్కనే నిలబడి ఆమె భుజంపై చేయి వేసి దగ్గరికి తీసుకుంటూ 'నీతో ప్రశాంతి విషయం మాట్లాడాలిరా!' అన్నాడు.


'చెప్పండి' అంది మాలతి.

ట్యాంక్‌బండ్ మీద ప్రశాంతికి, తనకు జరిగిన సంభాషణ మొత్తం చెప్పాడు రాకేష్.

'మరి మీ నిర్ణయం ఏమిటి?' అడిగింది మాలతి.

మాలతి మనసంతా ఆందోళనగా ఉంది.

రాకేష్ వర్మ భార్యను దగ్గరకు తీసుకుని 'బంగారం! నా గురించి నీకు పూర్తిగా తెలుసు. అయినా నీ మనసులో ఏదో అలజడి. అందుకే ఇలా డాబా పైకి రమ్మన్నాను. ఆ రోజు ప్రశాంతి ట్యాంక్‌బండ్‌పై అలా మాట్లాడటం నాకు ఆశ్చర్యమనిపించలేదు. ఆ వయసులో ప్రశాంతికి అలా అనిపించింది. ఆ విషయం నాతో ధైర్యంగా చెప్పింది. ముందుగా నేను ఆమె స్టడీ గురించి ఆలోచించాను. ప్రశాంతి తెలివైన పిల్ల. మొండితనం ఎక్కువ. మెల్లగా చెబితే వింటుంది. నేను ఆ సమయంలో ఒకేసారి నో అని చెబితే ఆమె ఆత్మహత్య చేసుకోవచ్చు. లేదా బాధపడి ఆ బాధలో చదువును నిర్లక్ష్యం చేయవచ్చు. అందుకే నో చెప్పలేదు. సరేనని చెప్పి అబద్ధం ఆడలేను. ఒక చిన్న అబద్ధం చెప్పి ఆమెని నా దాన్ని చేసుకోవచ్చు. పైగా ప్రశాంతి చక్కటి అందగత్తె. కానీ అప్పుడు నాకూ, పశువుకూ తేడా ఏముంటుంది? నా వ్యక్తిత్వానికి విలువ ఏముంటుంది? ప్రశాంతిని నీకు పరిచయం చేస్తే తప్పకుండా ఆమెలో మార్పు వస్తుందనిపించింది. ఫర్వాలేదు. కొంచెం మార్పు వచ్చింది. నీతోటి, బాబుతోటి చనువు పెరిగిన తర్వాత ప్రశాంతి మనసులో నా మీద చెడు ఆలోచనలు త్వరగా రావు. మన మధ్య ఉన్న ప్రేమ, అనుబంధం ప్రశాంతికి తెలియాలి. ఆప్యాయతలు ఉన్న కుటుంబం ఎంత సంతోషంగా ఉంటుందో ప్రశాంతికి తెలియాలి. ప్రశాంతి నన్ను అభిమానించాలి కాని ప్రేమికుడిగా కాదు. ఒక శ్రేయోభిలాషిగా. ఈ విషయంలో నీ సహకారం కూడా కావాలి. ఇది ఎగ్జామ్స్ సమయం. ప్రశాంతి కాలేజ్ ఫస్ట్ రావాలి. ఒక స్టూడెంట్‌గా ప్రశాంతి అంటే నాకు కూడా అభిమానమే. ఇప్పుడు ఏమంటావ్ మాలతీ' అంటూ ఆమె కళ్లల్లోకి చూశాడు.



ప్రశాంతి తెలివైన పిల్ల. మొండితనం ఎక్కువ. మెల్లగా చెబితే వింటుంది. నేను ఆ సమయంలో ఒకేసారి నో అని చెబితే ఆమె ఆత్మహత్య చేసుకోవచ్చు. లేదా బాధపడి ఆ బాధలో చదువును నిర్లక్ష్యం చేయవచ్చు. అందుకే నో చెప్పలేదు. సరేనని చెప్పి అబద్ధం ఆడలేను. ఒక చిన్న అబద్ధం చెప్పి ఆమెని నా దాన్ని చేసుకోవచ్చు. పైగా ప్రశాంతి చక్కటి అందగత్తె. కానీ అప్పుడు నాకూ, పశువుకూ తేడా ఏముంటుంది?

మాలతి కళ్లల్లో చిన్న కన్నీటి తెర. ఏం మాట్లాడాలో తెలియక మౌనంగా వర్మ హృదయంపై తల వాల్చింది.

'బంగారం లోపలికి వెళ్దాం పద' అంటూ క్రిందికి దారి తీశాడు వర్మ.

భర్తతో మెట్లు దిగుతూ ఒకసారి ఆకాశం వంక చూసింది మాలతి. మబ్బులన్నీ అడ్డు తొలగిపోయి చంద్రుడు ప్రకాశవంతంగా వెలిగిపోతున్నాడు. ★

## తల్లి పాల ప్రాశస్త్యం

తల్లి పాలు పసిపిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంచి వారి ఎదుగుదలకు ఎంతో తోడ్పడుతుందని ప్రపంచవ్యాప్తంగా డాక్టర్లు నొక్కి చెప్తున్నారు. స్త్రీలలో గర్భ నిరోధానికి సైతం అది తోడ్పడుతుందని రుజువయింది. అయితే పిల్లలకు పాలిస్తే తమ సౌందర్యం తగ్గిపోతుందనే భయంతో పుట్టినప్పటినుంచి పిల్లలను డబ్బా పాలతోనే పెంచే తల్లులే ఇప్పుడు ఎక్కువ అయ్యారు. అందుకే ఐక్యరాజ్య సమితి కూడా పిల్లలకు తల్లి పాల ఆవశ్యకతను తెలియజేయడం కోసం పెద్ద ఎత్తున ప్రచారం సాగిస్తూ ఉంది. మనీలా ఈ మధ్య 3,778 మంది తల్లులు సామూహికంగా ఒక నిమిషం పాటు పిల్లలకు స్తన్యం ఇచ్చి చనుబాలు గొప్పతనాన్ని చాటడమే కాక రికార్డు కూడా సృష్టించారు. ఆ అద్భుత దృశ్యమే ఇది.

